

ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు అంబాల మల్లేశ్‌గౌడ్, పల్లె గణేశ్‌గౌడ్ తదితరులు

ఎల్బీనగర్, చింతలకుంటలోని ప్రలవిగార్డెన్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్

# సర్వాయి పాపన్నకు ఘన నివాళి

- సర్వాయి పాపన్న వర్ధంతిని గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే.. ఇప్పుడెందుకు నిర్వహించట్లే?
- పాపన్న అంటే ఎందుకింత చులకన
- మీర్‌పేట అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు
- విగ్రహం ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు
- మాజీ ఎంపీటీసీ కిరణ్ గౌడ్

బడంగ్‌పేట, ఏప్రిల్ 2: గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తే.. ఇప్పుడు ఎందుకు అధికారికంగా నిర్వహించడం లేదని మాజీ ఎంపీటీసీ బొబిల్లి కిరణ్ గౌడ్ మండిపడ్డారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చందన చెరువు కట్టపై సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని మాజీ ఎంపీటీసీ బొబిలి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జిల్లెలగూడ చందన చెరువు కట్టపై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతిని అధికారికంగా జరుపుకోవడానికి గత ప్రభుత్వం జీవో జారీ చేసిందని.. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని అధికారింగా చేయకపోవడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలను అవమానించారన్నారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి గౌడ్, మల్లేశ్ గౌడ్, అనిల్ గౌడ్, యాదగిరి గౌడ్, శేఖర్ గౌడ్, బాలకృష్ణ గౌడ్, రాహుల్ గౌడ్ ఉన్నారు.

***పాపన్నగౌడ్ చరిత్రను నేటి తరం తెలుసుకోవాలి***

మన్సూరాబాద్, ఏప్రిల్ 2: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఎల్బీనగర్, చింతలకుంటలోని ప్రలవిగార్డెన్‌లో అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం పాటుపడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవిత చరిత్రను నేటి తరం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్‌పర్సన్ పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాశ్‌గౌడ్, నాయకులు లింగాల నాగేశ్వరరావు గౌడ్, నర్సింహ గౌడ్, రాసమల్ల బాలకృష్ణ నాయి, బుడ్డ సత్యనారాయణ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

***ఎల్బీనగర్‌లో..***

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద నిర్వహించారు. పలువురు నాయకులు కార్యక్రమానికి హాజరై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబాల మల్లేశ్‌గౌడ్, పల్లె గణేశ్‌గౌడ్, కిశోర్‌గౌడ్, వెంకటరమణగౌడ్, అశోక్‌గౌడ్, కిషన్‌గౌడ్, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రఘుగౌడ్, వెంకటేశ్‌గౌడ్, కొత్త రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

***కందుకూరు మండల కేంద్రంలో..***

కందుకూరు, ఏప్రిల్ 2: మండల కేంద్రంలోని పాపన్న విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ విభాగం అధ్యక్షుడు, గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఆనేగౌని పాండుగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రమేశ్‌గౌడ్, బాలరాజుగౌడ్, సురేశ్‌గౌడ్, పాండుగౌడ్, ఇంద్రకంటి రవీందర్‌గౌడ్, మక్తాల వెంకటేశ్‌గౌడ్, యుగేందర్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములు గౌడ్, కృష్ణగౌడ్, యాదగిరిగౌడ్, జంగయ్యగౌడ్, సుధాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

***సరూర్‌నగర్ డివిజన్‌లో..***

ఆర్కేపురం, ఏప్రిల్ 2: సరూర్‌నగర్ డివిజన్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బేర బాలకిషన్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లంకి ధన్‌రాజ్‌గౌడ్, బాలగౌడ్, కందికంటి శ్రీధర్‌గౌడ్, మారగోని ప్రవీణ్ కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూల వేసి నివాళులర్పిస్తున్న బేర బాలకిషన్

# జనాభాకు అనుగుణంగా వసతులు

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, ఏప్రిల్ 2: రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. సుష్మాచౌరస్తాలోని విజయవాడ జాతీయ రహదారి నుంచి మన్సూరాబాద్ ఎంఈరెడ్డి గార్డెన్‌కు వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న యూజీడీ పైపులైన్లు ఒక్క ఫీటు వేయడం వలన భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. వెంటనే ఆయన స్పందించి మంగళవారం సదరు ప్రాంతంలో పర్యటించి పనులను పర్యవేక్షించారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా కాలనీలకు వెళ్లే యూజీడీ పైపులైన్లు గతంలో ఉన్న ఒక్క ఫీట్ వెడల్పుతో కూడినవే తిరిగి వేస్తున్నారని.. దీని వలన మురుగునీటి సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని కాలనీవాసులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శరవేగంగా నగరం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో పెద్ద పెద్ద బహుళ అంతస్తులు నిర్మించే అవకాశం ఉందని.. ఒక్క ఫీట్ వెడల్పుతో కూడిన పైపులైన్లు వేయడం వలన భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఒక్క ఫీట్ పైపులైన్ స్థానంలో రెండు ఫీట్ల పైపులైన్లు వేయాలని జీహెచ్ఎంసీ ఎస్ఈ ధర్మారెడ్డికి సూచించారు. వరదనీటి కాలువ వెడల్పును సైతం రెండు మీటర్లకు పెంచాలని సూచించారు. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి లోతట్టు ప్రాంత ప్రజలకు వరదనీటి ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, మన్సూరాబాద్ మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు పోచబోయిన జగదీశ్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, విజయభాస్కర్‌రెడ్డి, భాస్కర్‌యాదవ్, ఆనంద్‌కుమార్, ధనపాల్‌గౌడ్, శ్రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్ ఎంఈరెడ్డి గార్డెన్‌కు వెళ్లే మార్గంలో యూజీడీ సమస్యను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## చెత్తకు నిప్పుపెట్టిన ఆకతాయిలు..

ఇబ్బందులు పడ్డ జనం

సైదాబాద్, ఏప్రిల్ 2: మలక్‌పేట క్వార్టర్స్‌లోని ఆస్మాన్‌ఘడ్ వాటర్ ట్యాంక్ సమీపంలో చెత్తాచెదారానికి ఆకతాయిలు నిప్పంటించారు. స్థానికంగా పొగలు విపరీతంగా వ్యాపించటంతో స్థానికులు, వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దట్టమైన మంటలు వ్యాపించటంతో గమనించిన వాకర్స్ వెంటనే మలక్‌పేట అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించటంతో ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పేయడంతో ప్రమాదం తప్పింది. ఈ కార్యక్రమంలో స్వాన్ వాకింగ్ క్లబ్ ప్రతినిధులు విజయ్‌భాస్కర్, సత్యనారాయణ, మల్లారెడ్డి, మధుసూదన్, విశ్వనాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మన్సూరాబాద్, ఏప్రిల్ 2: మన్సూరాబాద్ డివిజన్ పరిధి విజయశ్రీకాలనీలోని పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. యజ్ఞాచార్యులు కొండపాక రామాచార్యుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం మూడో రోజు యాగశాల ప్రవేశం, హోమ ప్రారంభం, గరుడహోమం, ధ్వజారోహణం, మన్యుసూక్త హోమం, దేవతాహ్వానం తదితర పూజలు నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీర్క నర్సిరెడ్డి, దేవాలయ కమిటీ కార్యదర్శి పోరెడ్డి రమణారెడ్డి, కోశాధికారి బొడిగె లోకేశ్వర్‌గౌడ్, ఏనుగు చంద్రారెడ్డి, యానాల కొండల్‌రెడ్డి, ఎద్దుల శ్యాంసుందర్‌రెడ్డి, కమటాల కిరణ్‌కుమార్, మర్రి కిషన్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, వారాల మోహన్‌రెడ్డి, భీమిడి నర్సింహారెడ్డి, పొనుగోటి కొండల్‌రావు, దూస సత్యనారాయణ పాల్గొన్నారు.

## రూ.2లక్షల విరాళం

బడంగ్‌పేట, మార్చి 2: నాదర్‌గుల్‌లోని అభయాంజనేయ స్వామి పునర్ నిర్మాణానికి మాజీ సర్పంచ్ యెల్చల మమతాసుదర్శన్ రెడ్డి రూ.2,11,111 విరాళం అందజేశారు. కార్యక్రమంలో మర్రి నర్సింహారెడ్డి, బండి స్వామి యాదవ్, సుధాకర్ యాదవ్, దండు యాదయ్య యాదవ్, కోటగిరి జంగయ్య, ఆశంగారి శివగౌడ్, ఐలేశ్ గౌడ్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The Public in General are hereby informed that my client **Mr. Sode Basanth Kumar,** S/o. Late S. Surender, R/o. H.No.2-6-219, Jaipuri Colony, Nagole, Ranga Reddy District has entered into an agreement of sale with Sri Vinjamuri Raghava Chary, S/o. V. Balaiah, R/o. H.No.21-2-445/2, Gokuldas Complex, Mitti-Ka-Sher, Charkaman, Hyderabad in respect of the house bearing No. 9-7-388/1 (PTI No.1030903342) on **Plot No.3/B Part, admeasuring 125 Sq. Yards in Survey Nos.11, 12 and 14 Part, situated at Maruthi Nagar/East Maruthi Nagar, Champapet, Sultanvala Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, GHMC, under L.B. Nagar Circle.** My client already paid substantial amount to the said vendor as advance sale consideration, and he is intending to complete the sale transaction with his vendor by getting the registered sale deed in his favour. If any person or persons having any objections or claims whatsoever on the said property may approach undersigned with relevant documents within (7) days from the date of publication of this notice failing which, my client shall proceed for execution of registered sale deed in his name by said vendor deemed as no objection or claims with regard to the said property, and thereafter no claims shall be entertained.

Sd/- **B. PAVAN KUMAR,** Advocate,
Address for Correspondence:
Flat No.109, Padmavathi Towers,
Tarnaka, Secunderabad – 500 017.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client **Smt. G. Shobha Rani, W/o G. Damodhar Reddy,** Age 62 years, Occ: House wife, R/o H. No.18- 53, Kamala Nagar, Dilsukhnagar, Hyderabad has filed a "SUIT FOR DECLARATION OF TITLE & DECLARE THE DEFENDANT'S DOCUMENTS AS NULL & VOID" vide. O.S. No.424/2019 before Addl. Junior Civil Judge, Hayathnagar, R.R. Dist in respect of her Agricultural land admeasuring 0-20 Guntas in Survey No.17/1/A at Piglipur Village & Grampanchayat, Abdullapurmet Mandal (Erstwhile Hayath Nagar Mandal), R.R. Dist against **Sri. KOTA SRINIVAS REDDY & Others.**

Therefore, It is to be informed to the General public that, as mentioned above, my client is the absolute Owner and possessor of aforesaid land, and there is a civil litigation is pending in respect of their property against the aforesaid persons, therefore hereby informed that not to enter into any Agreement of Sale or Sale proceedings through their documents i.e. **(i) Partition Deed No. 2244 of 2016, dt: 09-09-2016** registered at Joint Sub Registrar, Abdullapur, **(ii) Agreement of Sale cum GPA with Possession No.2442 of 2016, dt:16-09-2016** registered at Joint Sub-Registrar, Abdullapur, **(iii) Sale Deed No. 3030 of 2016, dt:19-11-2016** registered at Joint Sub-Registrar, Abdullapur, **(iv) Sale Deed No.1322 of 2017, dt:12-07-2017** registered at Joint Sub-Registrar, Abdullapur, either by way of Agreement of Sale or Sale deeds, if do so is treated as illegal and void and same to be liable for cancellation of those subsequent deeds through court of law, and if any objections contact within a period of seven (7) days from the date of publication of this notice, so please do note.

Sd/- **R. Vinod Kumar,**
**K.R. Ganesh**
Advocates
Office: H. No: I-4-80/195A, First Floor,
SBO Colony, Hi-Tension Road,
Sanikpuri, Secunderabad-094.
Cell: 9290000929, 9948098480,

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

మన్సూరాబాద్, ఏప్రిల్ 2: ఈనెల 14 నుంచి 18 వరకు నిర్వహించనున్న నాగోల్‌లోని సీతారామచంద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ, దేవాలయ కమిటీ చైర్మన్ ఎగ్గె మల్లేశం కురుమ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ డైరెక్టర్లు ఇంద్రాల ముత్యాల గౌడ్, పల్లె సీతారాములుగౌడ్, శంకరకురుమ, మైసయ్య, దానయ్య, ఈశ్వరయ్య గౌడ్, నర్సింహ గౌడ్, సుధాకరాచారి, రవీంద్రనాథ్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్ గౌడ్, ధనుంజయ్‌గౌడ్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

ఎల్బీనగర్, ఏప్రిల్ 2: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని తెలంగాణ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ ముఖ్య టీడీపీ నాయకులు ఎస్వీ కృష్ణ ప్రసాద్, ఎం.సునీల్ బాబు ఆధ్వర్యంలో మధుయాష్కీ గౌడ్ సమక్షంలో మెళ్లం శ్రీనివాస్, రజినీకాంత్, విజయ్‌కుమార్, సన్నాయి శ్రీనివాస్, సామ సురేందర్‌రెడ్డి, మల్లేశ్ యాదవ్ కాంగ్రెస్‌లో చేరారు.

# ఆధ్యాత్మిక చింతనతో.. సమస్యలు జయించవచ్చు

సైదాబాద్‌లో ''శ్రీరామాయణ వైభవం''పై ప్రవచనాలు చెబుతున్న బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు.. హాజరైన భక్తులు..

సైదాబాద్, ఏప్రిల్ 2: ఆధ్యాత్మిక చింతనతో అనేక సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, మానసిక ప్రశాంత కూడా పొందవచ్చని ప్రవచన సార్వభౌమ, వాచస్పతి బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం రాత్రి సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్సీహెచ్-బి కాలనీలోని శ్రీకోదండ రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ''శ్రీరామాయణ వైభవం''పై బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాల కార్యక్రమాన్ని భక్తులు ఎంతో శ్రద్ధాసక్తులతో ఆలకించారు. రామాయణం కళ్లకు కట్టినట్టుగా వివరిస్తూ భక్తులను ఆధ్యాత్మిక ఝరిలో ఓలలాడించారు. రామాయణ గ్రంథం బోధలను ఆచరించాల్సిన అవశ్యకత గురించి చెప్పారు. కోదండ రామాలయ కమిటీ అధ్యక్షుడు రావికంటి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. ఆలయంలో మూడు రోజులపాటు ప్రతి రోజు సాయంత్రం ప్రవచనాల కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

# ఆటిజంతో బాధపడుతున్న పిల్లల్లో ప్రత్యేక ప్రతిభ

ఆర్కేపురం, ఏప్రిల్ 2 : ప్రపంచ ఆటిజం నివారణ దినోత్సవం సందర్భంగా మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాల అధ్యయన సంస్థలో ఆటిజం -ఫౌష్టిక ఆహార దృక్పథం అనే అంశంపై జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ.సి.ఎం.ఆర్ జాతీయ పౌష్టికాహార సంస్థ సీనియర్ శాస్త్రవేత్త డా.కె.వెంకటేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటిజం పిల్లల మెదడు నాడీ కనెక్టివిటీలో భిన్నంగా ఉంటుందని, సాధారణ పిల్లల మెదడు కంటే పెద్ద పరిమాణంలో ఉంటుందన్నారు. ఆటిజంతో బాధపడుతున్న పిల్లల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ప్రధాన పాత్ర పోషిస్తుందని, కాబట్టి ఆటిజం పిల్లలకు పౌష్టిక ఆహారం ఇవ్వడంపై క్రమం తప్పకుండా దృష్టి సారించాలని సూచించారు. మైదా, పంచదార, జంక్‌ఫుడ్ వంటి అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవడం తగ్గించాలని తెలిపారు. మరో ముఖ్య అతిథి మగ్మా ఇంజినీరింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ ఎన్.ఎస్.అడ్డాల మాట్లాడుతూ.. ఆటిజంతో బాధపడుతున్న పిల్లలను సున్నితత్వంతో అర్థం చేసుకొని చూడాలని, ఆటిజంను ఒక వ్యాధిగా కాకుండా ఒక రుగ్మతగా పరిగణించాలని చెప్పారు. మగ్మా ఇంజినీరింగ్ ఇండియా వారి కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా మానసకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానస కోశాధికారి టి.మధన్‌మోహన్‌రెడ్డి. టి.రాధాకృష్ణ, ముధిరిమా, లింగాల లక్ష్మి తదితరులు ఉన్నారు.

ప్రపంచ ఆటిజం దినోత్సవంలో పాల్గొన్న డా.కె.వెంకటేశ్, శ్రీకాంత్ ఎన్.ఎస్.అడ్డాల

***ఆటిజాన్ని తొలి దశలోనే గుర్తించాలి..***

సైదాబాద్, ఏప్రిల్ 2 : ఆటిజాన్ని తొలిదశలోనే గుర్తించి తగిన వైద్య సహాయం తీసుకోవాలని డాక్టర్ ఆనంద్ అన్నారు. మంగళవారం మలక్‌పేటలోని ఫిన్ బధిరుల ఆశ్రమ సంస్థలో ప్రపంచ ఆటిజం నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బంజారా మహిళా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పూర్ణిమ, సుజాత, ఫిన్ ఆశ్రమ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## రియల్ వ్యాపారి ఆత్మహత్య కేసులో ఇద్దరికి రిమాండ్

పరారీలో బీజేపీకి చెందిన గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

మన్సూరాబాద్, ఏప్రిల్ 2: రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరిని రిమాండ్‌కు తరలించగా.. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీకి చెందిన గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి పరారీలో ఉన్నాడు. నాగోల్ పోలీసుల వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన చెమ్మల బలవర్ధన్‌రెడ్డి (36) శ్రీనివాస కాలనీలో నివాసముంటూ రియల్ వ్యాపారం చేస్తున్నాడు. అయితే బలవర్ధన్‌కు భాగ్యలక్ష్మితో ఆర్థిక లావాదేవీలుండగా.. బీజేపీకి చెందిన గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి బలవర్ధన్‌రెడ్డికి ఫోన్ చేసి డబ్బులు ఇవ్వాలంటూ బెదిరింపులకు గురి చేయసాగాడు. డబ్బులు ఇవ్వకపోతే లైంగిక దాడి కేసు పెట్టిస్తానని హెచ్చరించాడు. దీంతో భయభ్రాంతులకు గురైన బలవర్ధన్‌రెడ్డి ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. బలవర్ధన్‌రెడ్డి మృతి చెందడానికి ముందు రాసిన సూసైడ్‌నోట్ ఆధారంగా ఆయన భార్య అంజలి నాగోల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు భాగ్యలక్ష్మితో పాటు ఆమె భర్త రవికుమార్‌ను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుతో ప్రమేయమున్న గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.

***తరచూ వివాదాల్లోకి..***

బీజేపీకి చెందిన గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి తరచూ వివాదాల్లో తలదూర్చుతున్నాడు. గతంలోనే కిడ్నాప్‌నకు పాల్పడిన కేసులో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చాడు. అయినా తీరు మార్చుకోక భాగ్యలక్ష్మి తరుపున వకల్తా పుచ్చుకుని బలవర్ధన్‌రెడ్డిని తీవ్ర భయాందోళనకు గురి చేశాడు. అంతటితో ఆగకుండా బలవర్ధన్‌రెడ్డి ఇంటిపైకి భాగ్యలక్ష్మి, ఆమె భర్త రవికుమార్‌తో కలిసి కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి వెళ్లి నానారభస సృష్టించాడు. చేయని తప్పుకు కాలనీలో పరువు పోవడంతో మనస్తాపం చెందిన బలవర్ధన్‌రెడ్డి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## నకిలీ ఏసీబీ అధికారులు అరెస్ట్

ఎల్బీనగర్, ఏప్రిల్ 2: ఏసీబీ అధికారుల మంటూ వివిధ విభాగాలకు చెందిన చిన్న, పెద్ద అధికారులను ఫోన్‌లో బెదిరించి డబ్బులు గుంజుతున్న ఇద్దరు నకిలీలను చైతన్యపురి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా మాడ్గుల గ్రామానికి చెందిన అమ్మి మల్లేశ్ అలియాస్ మూర్తి (38) నాగర్‌కర్నూల్ జిల్లా ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. మల్లేశ్ మరో మిత్రుడు నల్గొండ చర్లపల్లికి చెందిన రాపోలు అనిల్‌కుమార్ (28)లో కలిసి ఏసీబీ అధికారుల మంటూ కొందరు అధికారులకు ఫోన్లు చేసి మీపై త్వరలోనే ఏసీబీ రైడ్ జరుగబోతోందని, దానిని తప్పించాలంటే తమకు కొంత నగదును ఇవ్వాలంటూ బెదిరిస్తూ డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ఈ క్రమంలో మార్చి 6వ తేదీన కొత్తపేటకు చెందిన పే అండ్ అకౌంట్స్ విభాగంలో కోశాధికారిగా పనిచేసే కే.సుధీర్‌బాబు అనే వ్యక్తికి మల్లేశ్ అలియాస్ మూర్తి తాను ఏసీబీ ఇన్‌స్పెక్టర్‌ను అంటూ ఫోన్ చేసి త్వరలోనే మీపై ఏసీబీ రైడ్ జరుగబోతోందని చెప్పారు. అయితే తాను సహాయం చేస్తానని తనను కలిస్తే ఈ రైడ్ జరగకుండా తప్పిస్తానని చెప్పాడు. అంతేకాక ఈ రైడ్ జరుగకుండా చూసేందుకు రూ.1 నుంచి 2 లక్షలు కావాలని డిమాండ్ చేశారు. తమను బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఎదురుగా ఏసీబీ కార్యాలయం సమీపంలో కలువాలంటూ కోరాడు. ఇది చాలా కాన్ఫిడెన్షియల్ విషయమని ఎవరికీ చెప్పవద్దంటూ పేర్కొన్నాడు. దీనికి సుధీర్‌బాబు వీరిని అనుమానించి తనకు వచ్చింది ఫేక్ కాల్ అని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు వలపన్ని నిందితులు మల్లేశ్, అనిల్‌కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులిద్దరూ ఇంతకుముందు అనిల్‌కుమార్ అనే వ్యక్తి వద్ద రూ. 5000, ఆర్టీసీ కండక్టర్ చంద్రయ్య వద్ద రూ. 5000, రాంలాల్ అనే వ్యక్తి వద్ద రూ. 5000, సౌమిత్రి వద్ద రూ. 6000, డీఎస్పీ ఇమ్మాన్యుయేల్ వద్ద రూ. 8,000, ఆర్ఐ వీరేశ్ వద్ద రూ.65,000, హార్టికల్చర్ డిపోట్ వద్ద రూ.4.500, వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప వద్ద రూ.లక్ష వసూళ్లు చేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి,